బాధిత కుటుంబసభ్యులతో మాట్లాడుతున్న నిరంజన్‌రెడ్డి

బాధిత కుటుంబానికి పరామర్శ

పెబ్బేరు, డిసెంబర్ 7 : మండలంలోని అయ్యవారిపల్లె గ్రామంలో మరణించిన బీఆర్ఎస్ కార్యకర్త కరుణాకర్ కుటుంబాన్ని శనివారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పరామర్శించారు. నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ కరుణాకర్ సోషల్ మీడియా వారియర్‌గా పనిచేసే వారని, కుటుంబస భ్యులకు పార్టీ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో మండలా ధ్యక్షుడు రాములు, మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రెస్వామి, సోషల్ మీడియా కన్వీనర్ రమేశ్, నాయకులు సాయినాథ్, వెంకటేశ్, రాజశేఖర్, రఘుపతిరెడ్డి, మద్దిలేటి, బీచుపల్లి పాల్గొన్నారు.

శిబిరంలో మాట్లాడుతున్న బాసు హనుమంతునాయుడు

ఉద్యోగులకు అండగా ఉంటాం

- సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమిస్తాం
- బీఆర్ఎస్ నేత బాసు హనుమంతునాయుడు
- ఎస్ఎస్ఏ ఉద్యోగుల నిరాహార దీక్షకు సంఘీభావం

గద్వాల టౌన్, డిసెంబర్ 7 : ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు అండగా ఉంటామని బీఆర్ఎస్ నేత బాసు హనుమంతునాయుడు భరోసానిచ్చారు. జిల్లా కేంద్రంలోని స్మృతి వనం వద్ద ఎస్ఎస్ఏ ఉద్యోగులు చేపట్టిన నిరాహార దీక్ష శనివారం కూడా కొనసాగింది. బాసు హనుమంతునాయుడు శిబిరం వద్దకు చేరుకొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హమీ మేరకు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యా శాఖనియామకాల్లో వెయిటేజీ కల్పించాలన్నారు. సమస్యలు పరిష్కరించకుంటే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో దశల వారీగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శేఖర్‌నాయుడు, గంజిపేట రాజు, ఎండీ మాజ్, జనార్దన్, కామేశ్, ఎస్ఎస్ఏ ఉద్యోగులు పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్య

అయిజ రూరల్, డిసెంబర్ 7 : వివాహిత ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా.. చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన మండలంలోని సంకాపురం గ్రామంలో చోటు చేసుకున్నది. హెడ్ కాన్స్టేబుల్ శ్రీనివాసాచారి కథనం మేరకు.. సంకాపురం గ్రామానికి చెందిన భీమరాయుడుకు ఉప్పల గ్రామానికి చెందిన మానస (21)తో ఏడాదిన్నర కిందట వివాహం జరిగింది. భీమరాయుడు.. భార్య, తల్లి రాములమ్మతో కలిసి కిరాణా దుకాణం నిర్వహిస్తున్నాడు. కాగా, శుక్రవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో మానస ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పం టించుకొని ఆత్మ హత్యాయత్నానికి పాల్పడింది. గమనించి చుట్టుపక్కలవారు మంటలను ఆర్పి.. చికిత్స నిమిత్తం కర్నూల్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కాగా, ఆమె చికిత్స పొందుతూ శనివారం మృతి చెందింది. మృతురాలికి ఆరు నెలల కుమారుడు ఉన్నాడు. అత్తారింటి వేధింపులు తాళలేక తన కూతురు ఆత్మ హత్య చేసుకున్నదని మృతురాలి తండ్రి మద్దకల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు హెడ్ కాన్స్టేబుల్ తెలిపారు.

మానస (ఫైల్)

Union Bank of India
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
మహబూబ్‌నగర్ రీజియన్

బంగారు ఆభరణముల వేలము ప్రకటన

ఈ క్రింద చూపబడిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, శాఖలోని ఖాతాదారులు, తమ బంగారు వస్తువుల హామీపై వ్యవసాయేతర అవసరాలకై పొందిన అప్పులు తిరిగి చెల్లించమని అనేక డిమాండ్ నోటీసులు ఇచ్చినను అప్పులు తిరిగి చెల్లించని కారణముగా బ్యాంక్ నిబంధనల ప్రకారం తేది: 22-12-2024, సాయంత్రం 4.00 గం॥లకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఈ క్రింది శాఖలో బహిరంగ వేలము వేయబడును.
ఈ క్రింద సూచించిన వివరములు తేది: 07-12-2024 నాటి వరకు అందుబాటులో ఉన్నవి. తేది: 08-12-2024 తరువాత చోటుచేసుకొనే మార్పులను వేలము రోజు పరిగణనలోకి తీసుకోబడదు.

బంగారు ఆభరణముల వేలం వేయు వివరములు

మహబూబ్‌నగర్-I బ్రాంచ్, మహబూబ్‌నగర్ జిల్లా

క్రమ.	రుణగ్రస్తుని పేరు	ఖాతా నెం.	మొత్తం బరువు గ్రాములో
1	క్రిష్ణారెడ్డి	331006540010064	91.80 గ్రాములు
2	క్రిష్ణారెడ్డి	331006540011076	88.60 గ్రాములు
	మాచారం బ్రాంచ్, మహబూబ్‌నగర్ జిల్లా		
1	శివోల్ల విష్ణుష్ గౌడ్	260616630000196	19.55 గ్రాములు
	నారాయణపేట బ్రాంచ్, నారాయణపేట జిల్లా		
1	పూల్యానాయక్ తండ్రి దేవిజా నాయక్	087016540000629	15.75 గ్రాములు
	లాల్‌కోట బ్రాంచ్, నారాయణపేట జిల్లా		
1	గొల్లరాజు	097016530003421	18.00 గ్రాములు
2	గొల్లరాజు	097016530003422	10.00 గ్రాములు
3	గొల్లరాజు	097016530003403	18.00 గ్రాములు
	ఎర్రవల్లి చౌరస్తా బ్రాంచ్, జోగులాంబ గద్వాల జిల్లా		
1	కొక్కన్నగారి భాగ్యలక్ష్మి	194416540005145	12.70 గ్రాములు
	గద్వాల బ్రాంచ్ - II, జోగులాంబ గద్వాల జిల్లా		
1	ఎస్.కె.జలీల్	015616540004696	16.5 గ్రాములు
	అమరచింత బ్రాంచ్, వనపర్తి జిల్లా		
1	Legal heir of ఎ. కుర్వ చిన్న బాలప్ప	071230100217324	35.6 గ్రాములు
	చిట్యాల వనపర్తి బ్రాంచ్, వనపర్తి జిల్లా		
1	ఎస్.మల్లేష్	267216630000628	43.00 గ్రాములు

షరతులు : - (1) ఖాతాదారులలో ఎవరైనా బ్యాంకు వారి నోటీసులు ఏ కారణము చేతనైనా అందని యెడల నోటీసు తిరిగి వచ్చిన యెడల వారికి కూడా ఈ ప్రకటన పూర్వకంగా తెలియజేయడమైనదిగా భావించవలెను. 2) ఖాతాదారులు ఎవరైనా మరణించియుండిన యెడల వారి వారసులకు ఈ ప్రకటన పూర్వకంగా తెలియజేయడమైనదిగా భావించవలెను. 3) తాకట్టుదారులు ఇదే చివరి నోటీసుగా భావించి, బకాయి చెల్లించగలరు. తదువరి ఆక్షేపణలు అంగీకరించబడవు. 4) వేలంనందు పాల్గొనదలచినవారు PAN కార్డుతో EMD క్రింద రూ.10,000/- తేది: 22-12-2024, ఉ॥ 10:00 గం.ల నుండి 04:00 గం॥లోపు పైన తెల్పిన శాఖలో చెల్లించి వేలంలో పాల్గొనగలరు. 5) హెచ్చు పాటదారులు మొత్తం పాట సొమ్మును అదే రోజు చెల్లించి వస్తువులను పొందవలెను. 6) ఎటువంటి కారణము లేకుండా వేలం రద్దుగాని, వాయిదా వేయుటకు బ్యాంకు శాఖ వారికి అధికారము కలదు. 7) వివరాలకు శాఖాధికారిని బ్యాంకు పనివేళలలో సంప్రదించండి.
తేది:07-12-2024 సం/- యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★Looking for 1-4 yrs. Sales and Marketing Experience profiles in Paints Industry. Working across AP & TS. VG Paintings Industry. Cantact: 9494998833.
NT-326903_All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

- ఎంతో మంది కృషి చేసి రూపాన్ని తీర్చిది ద్దారు
- రాష్ట్ర అస్తిత్వాన్ని దెబ్బ తీసేలా విగ్రహ ఏర్పాటు
- కుట్రపూరితంగా వ్యవహరిస్తున్న సీఎం
- కాంగ్రెస్ ఏడాదిపాలనపై విసుగెత్తిన ప్రజలు
- బీఆర్ఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్

సమావేశంలో మాట్లాడుతున్న గట్టు యాదవ్

తెలంగాణ తల్లిని మారిస్తే పోరాటమే..

గోపాల్‌పేట, డిసెంబర్ 7 : తెలంగాణ తల్లి రూపాన్ని మారిస్తే పోరాటం చేస్తామని బీఆర్ఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్ హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమ సమయంలో తెలంగాణ అస్తిత్వాన్ని ప్రతిబింబించేలా మేధావులు, కవులు, కళాకారులు ఎంతో ఆలోచన చేసి తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించారన్నారు. కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చాక నాలుగు కోట్ల మంది మనోభావాలు దెబ్బతినేలా తెలంగాణ తల్లి విగ్రహ రూపురేఖలు మార్చడానికి సీఎం రేవంత్‌రెడ్డి కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీకి గోరి కడతారన్నారు. నాడు ఉద్యమకారులపై తుపాకీ ఎక్కుపెట్టిన చరిత్ర రేవంత్‌రెడ్డిదని.., తెలంగాణ ఆనవాళ్లు, అస్తిత్వంపై ఇప్పుడు ఆయన దాడి చేస్తున్నారని మండిపడ్డారు. తుగ్లక్‌లా పాలన కొనసాగిస్తున్నారని, 9వ తేదీన సచివాలయం ఎదుట పాత రూపంలో ఉన్న విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని స్వాగతిస్తామని, ఇదే క్రమంలో కేసీఆర్ సర్కారు చేసిన వాటిని కూడా గుర్తు పెట్టుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసింది పది శాతమైతే.., చెప్పేది వంద శాతంగా ఉందన్నారు. కేవలం చిన్న చిన్న టెక్నికల్ సమస్యలతో తమ సర్కారులో జాప్యం జరిగి అప్పాయింట్‌మెంట్ ఆర్డర్స్ ఇవ్వలేకపోయాయన్నారు. ఆ ఉద్యోగాలను కూడా తామే కల్పించినట్లు కాంగ్రెస్ పార్టీ గొప్పలు చెప్పుకోవడం సిగ్గుగా ఉందన్నారు. ఏడాది కాలంలోనే కాంగ్రెస్ పాలనపై ప్రజలు విసుగెత్తిపోయారని, హామీలు అమలు చేయలేకపోయారని ఎద్దేవా చేస్తున్నదన్నారు. సమావేశంలో రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు అడ్డాకుల తిరుపతియాదవ్, గ్రామ అధ్యక్షుడు మణ్యంనాయక్, మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, పార్టీ ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు వడ్డెమాన్ రవి, నాయకులు శ్రీనివాసులు, స్వామి, వెంకటయ్య, యాదగిరి, మైబూర్, కోటయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

క్షయవ్యాధిని పారదోలుదాం

- వంద రోజులు పోరాడుదాం
- ఆశ, ఏఎన్‌ఎంలు మనస్సుపెట్టి పనిచేయాలి : కలెక్టర్ ఆదర్శ్‌సురభి
- ఆరునెలలపాటు సరుకులు అందజేస్తాం : ఎమ్మెల్యే మేఘారెడ్డి

చేనేత వస్త్ర ప్రదర్శనను తిలకిస్తున్న వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి టౌన్, డిసెంబర్ 7 : జిల్లాలో క్షయవ్యాధిని పూర్తిగా పారదోలేందుకు వంద రోజుల కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. శనివారం మొబైల్ ఎక్స్‌రే, తెమడ పరీక్షల మిషన్, అంబులెన్స్‌ను ఎమ్మెల్యే మేఘారెడ్డితో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం భారత ఆరోగ్య శాఖ చేపట్టిన వంద రోజుల కార్యక్రమాన్ని ఐడీవోసీ సమావేశ మందిరంలో లాంఛనంగా శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో లక్ష్యం మేరకు పరీక్షలు చేయనందున క్షయవ్యాధి సమస్యాత్మకంగా ప్రకటించిందన్నారు. నిక్షయ్ కార్యక్రమంలో భాగంగా 2025 మార్చి 24 నాటికి క్షయవ్యాధిని పారదోలేందుకు తమవంతు కృషి చేస్తున్నారు. ఆశ వర్కర్లు, ఏఎన్‌ఎంలు మనసు పెట్టి పనిచేయాలని సూచించారు. ఇంటింటికి తిరిగి రెండు వారాలకు పైగా తెమడతో కూడిన దగ్గు, జ్వరం, నీరసం, ఆకస్మాత్తుగా బరువు తగ్గడం, పొగతాగే వారు, తరుచూ మద్యపానం చేసేవారిని గుర్తించి వైద్య పరీక్షలు చేయాలన్నారు. ఇందుకుగానూ ఒక మొబైల్ ఎక్స్‌రే మిషన్ కొనుగోలు చేశామని, త్వరలోనే మరో కొత్త మిషన్ కూడా వస్తుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్య సిబ్బందికి అవసరమైన నిధులు, సహాయ సహకారాలు అందించే బాధ్యత తీసుకుంటానన్నారు. క్షయవ్యాధి గ్రస్తులకు వెంటనే వైద్యం ప్రారంభించాలని, వారు త్వరగా కోలుకునేందుకు పౌష్టికాహారం కింద కేంద్ర ప్రభుత్వం నెలనెలా రూ.1,000 ఇస్తుందని, తనవంతుగా ఒక్కొక్కరికి మూడు కిలోల బియ్యం, 30 గుడ్లు, కిలో మంచి నూనె, కిలో పప్పు అరు నెలలపాటు అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ మహేశ్, క్షయవ్యాధి ప్రోగ్రాం ఆఫీసర్ సాయినాథ్‌రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్లు, మెడికల్ ఆఫీసర్లు, కౌన్సిలర్ రాములు పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

మహిళా సంఘాల సభ్యులు సమిష్టిగా చర్చించుకొని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. ప్రజా విజయోత్సవాల్లో శనివారం ఎమ్మెల్యే మేఘారెడ్డితో కలిసి నాచహల్లి గ్రామంలో మహిళా సమాఖ్య భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు కార్యాలయంలో సమావేశమై అందరూ చర్చించుకొని వ్యాపారం చేసేందుకు ముందుకొస్తే ప్రభుత్వం తరపున సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ కార్యనిర్వాహక ఇంజినీర్ మల్లయ్య, మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, మాజీ జెడ్పీటీసీ వెంకటయ్య పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు అండగా ఉంటాం..

చేనేత కార్మికులకు అండగా ఉంటామని ఎమ్మెల్యే మేఘారెడ్డి తెలిపారు. విజయోత్సవాల్లో భాగంగా ఐడీవోసీ సమావేశ మందిరంలో చేనేత శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వస్త్ర ప్రదర్శన, సన్మాన కార్యక్రమానికి కలెక్టర్‌తో కలిసి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత కార్మికులకు బకాయి ఉన్న త్రిఫ్ట్ ఫండ్‌ను విడుదల చేశామన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ నాణ్యమైన వస్త్రాల తయారీకి అవసరమైన సహకారం అందిస్తామన్నారు. అనంతరం చేనేత కార్మికులను శాలువా, ప్రశంసాపత్రాలతో సన్మానించారు. వ్యాసరచన పోటీల్లో విజేతలకు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా చేనేత శాఖ అధికారి గోవిందయ్య, మున్సిపల్ చైర్మన్ మహేశ్, కౌన్సిలర్ రాములు, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

పలు పనులకు శంకుస్థాపనలు

రేవల్లి, డిసెంబర్ 7 : మండలంలోని చెన్నారం గ్రామంలో మహిళా సమాఖ్య భవన ప్రహరీ, తాగునీటి పైప్‌లైన్, పాఠశాలలో సైన్స్ ల్యాబ్ ఏర్పాటుకు ఎమ్మెల్యే మేఘారెడ్డి శంకుస్థాపన చేశారు. కార్యకమంలో నాయకులు సత్యశీలారెడ్డి, పర్వతాలు, సురేశ్‌గౌడ్, శాంతయ్య ఉన్నారు.

గోపాల్‌పేటలో..

గోపాలపేట, డిసెంబర్ 7 : మండలంలోని లక్ష్మీదేవమ్మపల్లి, జింకలబీడు తండాలో జీపీ భవనం, మండలకేంద్రంలో అంగన్‌వాడీ, ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణాలకు శనివారం ఎమ్మెల్యే మేఘారెడ్డిశంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో శ్రీనివాసులు, నాయకులు సత్యశీలారెడ్డి, శివన్న, వెంకటయ్య పాల్గొన్నారు.

పనిచేయకుంటే సహించం

- రైతులను ఇబ్బంది పెడుతుకు గురిచేస్తే చర్యలు
- సిబ్బందిపై మార్కెట్ కమిటీ చైర్మన్ గరంగరం

కొత్తకోట పట్టణంలో నిర్వహించిన కలశ ఊరేగింపులో పాల్గొన్న మహిళలు

అలంపూర్ చౌరస్తా, డిసెంబర్ 7 : రైతులను ఇబ్బంది పెడుతు గురిచేస్తే చర్యలు తీసుకుంటాయని, పనిచేయకుంటే సెలవు తీసుకోవాలని, కొత్త వారిని నియమించుకుంటామని మార్కెట్ సిబ్బందిపై మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ దొడ్డప్ప మండిపడ్డారు. శనివారం ఉండవెల్లి మండలం అలంపూర్ చౌరస్తాలోని మార్కెట్ యార్డ్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ కార్యదర్శి ఎల్లస్వామి ఏడాది కాలంలో జరిగిన పనులు, జీతాలు, పన్నులపై వివరిస్తుండగా.. డైరెక్టర్లు ఒక్కసారిగా ఆగ్రహం వ్యక్తం చేశారు. కమిటీ డైరెక్టర్లకు సమాచారం ఇవ్వకుండా ఇష్టానుసారంగా యార్డ్ నిర్వహిస్తున్నారని, సమావేశం ఉందని ఒక్క ఫోన్ కూడా చేయలేదన్నారు. బ్రోకర్లు, దళారులు రైతులుగా మారి టోకెన్లు తీసుకుంటున్నారని.. దీంతో నిజమైన రైతులు మోసపోతున్నారని, ఈ విషయంలో అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ దొడ్డప్ప మాట్లాడుతూ ఇప్పటివరకు వెయ్యి మంది రైతులతో 32,345 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేసిన మారు రూ.23కోట్లను చెల్లించామన్నారు. ఇంకా 73 మందికి డబ్బులు ఇవ్వాల్సి ఉందన్నారు. అలాగే వంద టోకెన్ల రైతులు మాత్రమే ఉన్నారని ఏవో సుబ్బారెడ్డి కమిటీ దృష్టికి తీసుకొచ్చారు. కొందరు బ్రోకర్లు తమ సంతకాలను కలర్ జిరాక్స్ చేసి టోకెన్ల అనుమతులు ఉన్నాయని చెప్పి పత్తి అమ్ముకోవడం తమ దృష్టికి వచ్చిందన్నారు. మార్కెట్ యార్డ్ కమిటీ వైస్ చైర్మన్ కుమార్ మాట్లాడుతూ 21 రోజులు మాత్రమే పత్తి కొనుగోలు చేశారని, మిగతా పత్తిని ఎలా కొంటారో చెప్పాలని ప్రశ్నించారు. దీంతో ఏవో మాట్లాడుతూ మార్చి 31 వరకు నిత్యం 1,200 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేస్తామన్నారు. సమావేశంలో కమిటీ డైరెక్టర్లు, మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మార్మోగిన అయ్యప్ప స్మరణ

మదనాపురం, డిసెంబర్ 7 : సుబ్రహ్మణ్య షష్ఠిని పురస్కరించుకొని శనివారం కొత్తకోటలో అయ్యప్ప నామస్మరణ మార్మోగింది. అయ్యప్ప సేవా సమితి కొత్తకోట, మదనాపురం మండల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాలకావడి, కలశ ఊరేగింపు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గణపతి హోమం, అంబాభవాని ఆలయంలో 250 కలశాలు, పాలకావడికి పూజలు చేశారు. కలశ ఊరేగింపులో మహిళలు భారీగా పాల్గొని కోలాటాలు, బతుకమ్మలతో కాలినడకతో శోభాయాత్రగా భూతనాథ అయ్యప్ప అన్నదాన క్షేత్రానికి చేరుకున్నారు. గోపాలకృష్ణ గురుస్వామి అర్చకత్వంలో గణపతి, సుబ్రహ్మణ్య, అయ్యప్పస్వామి పంచలోహ విగ్రహాలకు పంచామృత, అష్టాభిషేకాలు నిర్వహించారు. అయ్యప్పలు చేసిన నృత్యం ఆకట్టుకున్నది. కార్యక్రమంలో నాగరాజు, అనీల్, గంగాధర్, లింగేశ్వర్, రవికాంత్, నటరాజ్, గంగాధర్, ఉమామహేశ్వర్‌రెడ్డి, నరేశ్, రాఘవేంద్రాచారి, మోహన్‌రెడ్డి, బాలకృష్ణ, సత్యంసాగర్, సుధాకర్ రెడ్డి రంగన్న ఉన్నారు.

సుబ్రహ్మణ్యస్వామి అభిషేకాలు

వనపర్తి టౌన్, డిసెంబర్ 7 : జిల్లా కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో షష్ఠి, అభిషేక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు కృష్ణసాగర్, పాపిరెడ్డి, నరేందర్, అనిల్, గోపీనాథ్, ప్రకాశ్, పులేందర్ ఏర్పాటు చేసిన పాలకావడిని వేంకటేశ్వర స్వామి ఆలయం నుంచి అయ్యప్ప దేవాలయం వరకు 250 మంది స్వాములు, భక్తులు ఆలయానికి తీసుకొచ్చారు. అనంతరం ఆలయంలో మూలవిరాట్‌కు అభిషేకాలు చేశారు. కార్యక్రమంలో రమేశ్‌శర్మ, బాలరాజు, కృష్ణ, చందు, ప్రవీణ్, రాంచందర్, స్వాములు ఉన్నారు.

భోజనాన్ని సరిగ్గా వండాలి

గురుకుల పాఠశాల సిబ్బందితో మాట్లాడుతున్న బీఆర్ఎస్వీ నేతలు

వనపర్తి టౌన్, డిసెంబర్ 7 : గురుకులాల్లో భోజనాన్ని సరిగ్గా వండాలని బీఆర్ఎస్వీ నేతలు సూచించారు. గురుకులాల బాటలో భాగంగా శనివారం జిల్లా కేంద్రంలోని మైనార్టీ గురుకుల బాలురు, బాలికల పాఠశాల, కళాశాలల తోపాటు పెద్దమందడి సాంఘీక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలను శనివారం బీఆర్ఎస్వీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హాస్టళ్లలో ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థులు అనారోగ్యాల పాలవుతున్నారన్నారు. కూరగాయలు, వంట సామగ్రి, బియ్యం సరిగ్గా ఉండాలని, పురుగులు, బొద్దింకలు లేకుండా ఆహారం అందేలా చూడాలన్నారు. విద్యార్థులపై నిర్లక్ష్యంగా ఉండొద్దని ప్రిన్సిపాల్, వంట ఏజెన్సీ సిబ్బందికి చెప్పారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు సూర్యవంశం గిరి, జలీల్, శివ యాదవ్, హేమంత్, ఎస్.శ్రావణ్‌కుమార్, ఇమ్రాన్, అమరేందర్, శివప్రసాద్, లక్ష్మణ్ గౌడ్, నవాజ్, షరీఫ్, అఖిలేందర్, ముద్దసర్ తదితరులు పాల్గొన్నారు.

కచ్చితంగా మెనూ పాటించాలి

మల్దకల్, డిసెంబర్ 7 : మధ్యాహ్న భోజనంలో కచ్చితంగా మెనూ పాటించాలని తాసీల్దార్ జహీరుద్దీన్, ఎంఈవో సురేశ్ సూచించారు. శనివారం మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాలలో హెచ్ఎంలు, వంట ఏజెన్సీ వారితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలల్లో పరిశుభ్రత పాటించాలని, భోజన విషయంలో హెచ్ఎంలు తప్పనిసరిగా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. మండలంలో ఈ నెల 7, 8 తేదీల్లో గ్రామ స్థాయి, 10, 11, 12న మండలస్థాయి సీఎం కప్ క్రీడలను నిర్వహిస్తామన్నారు. సమావేశంలో ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి పీఈటీలు పాల్గొన్నారు.

ఉత్తమ డిపోగా నిలపాలి

వనపర్తి టౌన్, డిసెంబర్ 7 : వనపర్తిని రాష్ట్రంలో ఉత్తమ డిపోగా నిలపాలని ఆర్ఎం సంతోష్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం ఆయన వనపర్తి డిపోను తనిఖీ చేశారు. అనంతరం డిపో ఆవరణలో మొక్కలు నాటి నీళ్లు పోశారు. ఈ సందర్భంగా ఆర్ఎం మాట్లాడుతూ వనపర్తి డిపో రూ.10 కోట్ల లాభాల్లో ఉందని, ఇందుకు సిబ్బంది కృషి ఎనలేనిదన్నారు. మహాలక్ష్మి పథకం వల్లే తమ సంస్థ లాభాల్లో ఉందన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేసి సత్కరించారు. అలాగే డిపోలో వనభోజనం చేశారు. కార్యక్రమంలో డిపో అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

ముసాయిదా జాబితా విడుదల

అయిజ, డిసెంబర్ 7 : పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో శనివారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో పోలింగ్ కేంద్రాల వారీగా ముసాయిదా జాబితాను ఎంపీడీవో వెంకటయ్య విడుదల చేశారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధి కల్పించాలి

- ఎంపీ మల్లు రవి

గద్వాల, డిసెంబర్ 7 : నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు బ్యాంకుల ద్వారా రుణాలు అందించాలని నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లురవి సూచించారు. శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశాన్ని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, కలెక్టర్ సంతోష్‌తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులకు కేంద్ర ప్రభుత్వ పథకాల కింద రుణాలు మంజూరు చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను గ్రౌండింగ్ అయ్యేలా చూడాలని బ్యాంక్ అధికారులకు సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, నర్సింగరావు, డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ సరిత, మున్సిపల్ చైర్మన్లు, అధికారులు పాల్గొన్నారు.

ఎంపీకి వినతి అందజేస్తున్న నిర్వాసితులు

ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

గట్టు, డిసెంబర్ 7 : రిజర్వాయర్ నిర్మాణంలో భాగంగా సర్వస్వం కోల్పోయిన తమకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని చిన్నోనిపల్లి నిర్వాసితులు ఎంపీ మల్లు రవిని కోరారు. శనివారం కలెక్టరేట్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. పునరావాస కేంద్రాన్ని సందర్శించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో వీరేశ్, రాఘవేంద్ర, మల్లేశ్, నర్సింహులు, బుడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

ఇబ్బందులు కలగొద్దు

మల్దకల్, డిసెంబర్ 7 : ఆదిశిలా క్షేత్రంలో వెలసిన స్వయంభూ లక్ష్మీవేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగొద్దని సీఐ శ్రీనివాసులు పోలీసులకు ఆదేశించారు. పార్కింగ్, భక్తుల సౌకర